# 28న శ్రీశైలం ఆలయ ద్వారాలు.. మూసివేత..!



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్25, ప్రభాతవార్త :** ఈ నెల 28 వ తేదిన పాక్షిక చంద్రగ్రహణం కారణంగా ఆ రోజు సాయంత్రం గం.5.00ల నుంచి మరుసటి రోజు 29 వ తేది ఉదయం గం.5.00ల వరకు ఆలయద్వారాలను మూసివేయడం జరుగుతుందని శ్రీశైలం ఈఓ డి.పెద్దిరాజు తెలిపారు.29 వతేది ఉదయం 5.00 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ఆలయ శుద్ధి,సంప్రోక్షణ,ప్రాతకాల పూజల అనంతరం 7 గంటల నుండి దర్శనాలు,ఆర్జిత అబిషేకాలు,ఇతర అర్జితసేవలు ప్రారంభించ బడుతాయని పేర్కన్నారు.కాగా చంద్రగ్రహణం రోజైన 28 వ తేదిన మధ్యాహ్నం గం.3.30 ల వరకు మాత్రమే భక్తులకు సర్వదర్శనం కల్పించబడుతుందన్నారు. మధ్యాహ్నం గం.12.30ల వరకు మాత్రమే గర్భాలయ ఆర్జిత అబిషేకాలు నిర్వహించడం జరుగు తుందని వెల్లడిపరి చారు.ఇక గ్రహణం రోజున మధ్యాహ్నం గం.3.30ల నుండి మంగళ వాయిధ్యాలు, సుసాంధ్యం, సాయం కాల పూజలు,మహామంగళ హరతులు జరిపించ బడుతాయనితెలిపారు. అనంతరం గం.5.00 లకు ఆలయ ద్వారాలు మూసిఎ ేయడం జరుగుతుందని వివరించారు.గ్రహణం రోజున శ్రీస్వామివార్ల నిత్యకల్యాణం కూడా నిలుపు దల చేయడం జరుగుతుందని అన్నారు.

గ్రహణం కారణంగా ఆలయ ప్రాంగణంలోని పరివార ఆలయ ద్వారాలు మరియు సాక్షి గణపతి, హఠకేశ్వరం-పాలదార ఫంచదార మరియు శిఖరేశ్వరం మొదలైన ఉపాలయాల ద్వారాలు కూడా సాయంత్రం గం.5.00ల నుండి మూసివేయబడుతాయని చెప్పారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలించిన జిల్లా కలెక్టరు

**నంద్యాల, అక్టోబరు 25,ప్రభాతవార్త :** ప్రతినిధిః ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలనను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అకస్మికంగా పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మార్కెట్‌యార్డు ఈవిఎంల భద్రత, గోడౌన్లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమ స్థాయి పరిశీలన (ఎఫ్ఎల్‌సి)ను అకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్,వివి ప్యాట్లకు సంబంధించి ఎఫ్ఎల్‌సి కార్యక్రమం బెల్ ఇంజనీర్లు, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది సహకారంతో లక్ష్యం మేరకు పూర్తిచేయాలన్నారు. జిల్లాకు వచ్చి ప్రస్తుతం గోడౌన్‌లో నిల ్వ ఉన్న 3003 కంట్రోల్ యూనిట్లు, 5129 బ్యాలెట్ యూనిట్లు, 4922 వివి ప్యాట్ల ప్రథమ స్థాయి పరిశీలన ఇప్పటి వరకు పూర్తి అయిందని జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి కలెక్టరుకు వివరించారు. ఇంకా 1355 కంట్రోల్ యూనిట్లు, 1960 బ్యాలెట్ యూనిట్లు, 1960 వివి ప్యాట్‌ల ప్రథమ స్థాయి పరిశీలన ప్రక్రియను వచ్చేనెల 10వ తేది లోగా పూర్తిచేయాలని కలెక్టరు అదేశించారు.



# దేవరగట్టు బన్ని జైత్రయాత్రలో.. అపశ్రుతి..!

- రక్తమోడిన దేవరగట్టు
- రింగుకర్రల సమరంలో 84మందికి గాయాలు
- ఆరుగురి పరిస్థితి విషమం
- చెట్టుకూలి ఒకరు,తొక్కిసలాటలో ఒకరు..
- తలకు దెబ్బ తగిలి మరొకరు మృతిచెందారు..

ఆలూరు హొళగుంద, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం పరిధిలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు ఆది నుండి వచ్చిన ఆచారమే గెలిచింది. అధికారుల ఆదేశాలను పట్టించుకోని భక్తులతో అత్యంత ఉద్వేగంగా.. ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు నెత్తురోడింది. విజయోత్సవంలో భాగంగా జరిగిన జైత్రయాత్రలో గట్టుపై రక్తం చిందింది. మాలమల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపు అనంతరం జైత్రయాత్ర సింహాసనం కట్టవద్ద కాస్త రింగుకర్రలు,దివిటీలతో ఒకరినొకరు కొట్టుకున్న భక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. అక్కడి నుండి బన్ని జైత్రయాత్ర జరుగుతుండగా దేవరగట్టు ప్రాంతం వద్ద ఉన్న చెట్టు కొమ్మలు విరిగి కిందపడడంతో మొలగవల్లి కొట్టాలకు చెందిన రామాంజనేయులు అక్కడికక్కడే మృతిచెందగా మాల గణేష్‌కు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందాడని వైద్యులు తెలిపారు. అలాగే తొక్కిసలాటలో మరొకరు మృతిచెందారు. బన్ని జైత్రయాత్రలో దాదాపు 84మందికి గాయాలు కాగా వీరిలో ముగ్గురు మృతిచెందగా ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని మెరుగైన చికిత్స కోసం ఆదోని,ఆలూరు,కర్నూలు ఆసుపత్రికి తరలించారు.






## వర్షాలు కురువాలని.. దుర్గ్గమ్మను కోరుకుందాం..!

- వైభవంగా దుర్గ్గామాత నిమజ్జనం





**కర్నూలు విద్య, అక్టోబరు 25,ప్రభాతవార్తః** కర్నూలులో దుర్గ్గామాత వి గ్రహాల నిమజ్జనం వైభవంగా జరిగింది. సంకల్‌బాగ్‌లోని దుర్గ్గాఘాట్ లో మాజీ రాజ్యసభ సభ ్యలు టీజి వెంకటేష్, టిడిపి నేత టీజి భరత్, మేయర్ బి వై రామ య్యలు దుర్గ్గా మాత విగ్రహానికి పూజలు చేసి నిమజ్జనం ప్రారంభించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో టీజి వెంకటేష్ మాట్లాడుతూ 23 సంవత ్సరాలుగా దసరా ఉత్స వాఉ కర్నూలులో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరు పాలుపంచుకొని ఈవేడు కల్లో పాల్గొని విజయవంతం చేస్తున్నారన్నారు. వినాయక ఉత్స వాల మాదిరిగానే అమ్మవారి నవరాత్రుల ఉత్స వాలు కర్నూలులో ఘనంగా చేస్తామన్నారు. వేడుకల్లో పాల్గొంటున్న ప్రజలందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టీజీ మాట్లాడుతూ తెలుగురాష్ట్రాల్లో ఇంత ఘనంగా అమ్మవారి నవరాత్రి ఉత్స వాలు కర్నూలులోనే జరుగుతున్నాయన్నారు. తమ టీజివి సంస్థల తరుపున మట్టివిగ్రహాలను భక్తులకు అందజేస్తామన్నారు. ప్రజలందరు మట్టి విగ్రహాలనే ప్రోత ్సహించాలని ఆయన విజ్ఞపి ్త చేశారు. కెసికెనాల్, హంద్రీ, తుంగభద్ర ఉన్నప్పటికి వర్షాలు లేక ఈప్రాంతంలో నీటికోసం కష్టాలు పడుతున్నట్లు తెలిపారు. అందుకు ఇక నుంచి వర్షాలు భాగ కురువాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా తుంగభద్ర నదితీరాన సాంస్కృతిక కార్యక్రమాలు ఏరా ్పటు చేశారు. అంతకు ముందు నగరంలోని నేతాజీ వీధిలో ఉన్న అమ్మవారి విగ్రహానికి పూజలు చేసి టీజి భరత్ పూజలు చేసి నిమజ్జనం ర్యాలీని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో టీజి శివరాజ్, బివి రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, కెజే రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశైల మల్లన్న.. పడితరంపై.. వారి పనితనం..!?

: కమీషనర్ జారి చేసిన నిబందనలకు తూట్లు పొడిచినట్లేనా..!?
: టెండర్ల పిలుపులో మతలాబు ఉన్నాదా స్వామి..?
: మల్లన్న క్షేత్రంలో సూత్రదారులేవరు...? పాత్రదారులేవరు..?

శ్రీశైలం మల్లన్న పడితరంపై వారి పనితనం అన్న చందంలా తీరు, టెండర్ల పిలుపులో మతలాబు ఉన్నాదా స్వామి..!? శివ..శివా శ్రీశైల మల్లన్న,ఏపి దేవదాయశాఖ ఉన్నాతాదికారి కమీషనర్ జారి చేసిన నిబందనలకు శ్రీశైలందేవస్థానం అదికారులు తూట్లు పొడిచిన ట్లేనా...? ఉత్తర్వులకు అనుగుణంగా ఎ కేటగిరిగా ప్రసాదం ప్రోవిజెన్స్5 కోట్ల టర్నవోర్,బి కేటగిరిగా అన్నదానం ప్రోవిజెన్స్‌కు 2కోట్ల టర్నోవోర్ ,సి కేటగిరిగా పడితరం ప్రోవిజెన్స్‌కు। కోటి టర్నోవర్ మూడు విదాలుగా టర్నోవర్ కలిగిన వారి ద్వారా సరుకుల కోనుగోలును పిలువాలని గత మార్చినెలలో కమీషనర్ నుండి కొనుగోలుకు సంబందించిన మార్గదర్శకాలను శ్రీశైలందేవ స్థానంకు సర్కులర్ జారిచేయడం జరిగింది.ఇపూర్క్రూర్‌మెంటు టెండర్ ద్వారా నిత్యపూజలు,నివేదనలు,మరియు అన్నదానం మరియు లడ్డు ప్రసాదాల తయారికి టెండర్ల ఏడాదిపాటుకు పిలిచారు.ఎ.బి.సి కేటగిరులుగా విడివిడిగా పిలవాల్సిఉండగా వాటిని కుదించి పిలిచారన్నా పలు సందేహలు ఉత్పన్నమవు తున్నాయి. టెండరుకు సంబందించిన పేపరు ప్రకటను అంతా కలిసి ఉమ్మడిగానే పిలిచిన ట్లు పలు అనుమానాలు రెకెత్తిస్తున్నాయి. కాగా కమీషనర్ జారి చేసిన మార్గదర్శకాలను కూడా తుంగలో తోక్కి టెండర్లు పిలిచి మమా..? అనిపించినారని క్షేత్ర ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈ మడత పెచిలో వాటాలు ఏమైన దక్కుతున్నాయ స్వామి..? కమీషనర్ ఉత్వర్వులను దేవస్థానం అదికారులు అమలు జరిపినట్లేనా..? ఈప్రక్రియలో సూత్రదారు లేవరు..? పాత్రదారు లేవరు..? లాబా సాటిదారులేవరు...? అమలు పరచిన వారికి లాభమేంతన్నది అ మల్లన్న స్వామి నిగ్గుతేల్చాల్సిఉంది...

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్25, ప్రబాతవార్త :** లడ్డూ ప్రసాదం తయారికి ఉపయెగించే పంచదార, జీడిపప్పు, ఎండు ద్రాక్ష, నెయ్యి,యాలుకలు ఇటువంటివి అన్ని నాణ్యతగా ఉంటేనే ప్రసాదం రుచికరంగా నాణ్యవంతంగా ఉంటుంది. శ్రీశైలదేవస్థానంకు సరఫరా అవుతున్న ముడిసరుకుల్లో నాణ్యత ప్రమాణాలతో కూడి వస్తున్నాయా...? లేదా అనేది నిగ్గుతెల్చాల్సి ఉంది.సరుకు దిగుమతి అనంతరం కమీషనర్ ప్రదాన కార్యలయంకు నాణ్యతను పరిశీలించేందుకు సీల్డ్ కవర్‌లో శాంపిల్స్ పంపుతున్నారా అనేది ప్రశ్నర్ధాకంగా ఉంది.మల్లన్నకు ఖజానాను నింపాల్సి న యంత్రాంగం సరఫరాదారునికి వత్తాసు పలికే విధంగా..? పథా కాలను రచించి తమ లోగుట్టు ఒప్పందాలకు...? తేరలేపుతున్నా రని క్షేత్ర ఉద్యోగుల్లో గుసగుసలు వినబడుచున్నాయి.ఈ లోగుట్టు ఒప్పందల ద్వారా సదరు సరఫరా దారుని నుండి కొందరి సిబ్బందికి రూకలు ఏమైన ముట్టుతున్నాయా...?

2లో

## యువకుడు దారుణ హత్య..!



**వెలుగోడు,అక్టోబర్ 25,ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో మంగళవారం రాత్రి శ్రీనువాసులు(35) అనే యువ కుడు దారుణ హత్యకు గురి అయ్యాడు. వివరాలలోకి వెళితే సి.పి.నగర్ లో రామక్రిష్ణ అతని కుమారుడు శ్రీనువాసులు నివాసం ఉంటున్నారు. అయితే శ్రీనువాసులు డిగ్ర పూర్తి చేసి మద్యానికి బానిసై నిత్యం తండ్రితో గొడవ పడేవాడని, రాత్రి మద్యం సేవించి తండ్రితో గొడవ పడ్డాడని దీంతో సహనం కోల్పయిన రామక్రిష్ణ తన కుమారుడి గొంతుకు టవాలు చుట్టి హత్య చేశాడని చర్చించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆత్మకూరు డియస్పీ శ్రీనివాసరావు, సి.ఐ.నాగభూషణం, ఎస్సై వెంకటప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి శవాన్ని పోష్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి హత్యకు గల కారణాలను విచారిస్తున్నారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి.. చెంచు గిరిజన పురటి బిడ్డ మృతి..!

: కర్నూలుకు తీసుకెళ్లాల్సిన 108వాహనం
: పాములపాడు ప్రభుత్వ వైద్యశాలకు మళ్లింపు
: గిరిజన ప్రాణాలతో చలగాటంలాడుతున్న వైద్యులు



**ఆత్మకూరు అక్టోబర్25,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంతో ప్రతిష్టానాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు చేపడుతూ ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు వైద్యశాఖ నిర్లక్ష ్యం చేయకుండా ప్రతి కుటుంబానికి ప్యామిలి డాక్టర్‌ను నియమించాలనే లక్ష్యంను వైద్యశాఖ అధికారులు తూట్లు పోడుస్తున్నారని చెప్పవచ్చు. వైద్యుల నిర్లక్ష్యా నికి పసిప్రాణాలు పురటి జన్మలోనే కాలగర్భంలో కలసి పోతున్నాయి. చెంచు గిరిజనులే కదా మమ్మల్ని ప్రశ్నించే అధికారం ఎవరికి ఉదంటూ వైద్యాధి కారులు చేసే నిర్లక్ష్యానికి చివరకు చెంచు జాతి అంత రించి పోవడానికి ఇదోక నిదర్శమని చెప్పవచ్చు. 9మాసాలు బిడ్డను కంటికి కన్నురెప్పాల కడుపులో పెట్టుకోని చూసుకున్న తల్లికి చివరకు జన్మనిచ్చే సమయంలో పురటి బిడ్డ చావును చూడా ల్సి న దుస్తుతి ఏర్పడింది. నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండల పరిధిలోని వేంపెంట చెంచు గూడెంకు చెందిన నాగేంద్రమ్మ అనే గిరిజన మహిళ గర్భవతిని ప్రసవించేందుకు సమయం అవడంతో సంబంధించిన ఆశాకార్యకర్తను తీసుకోని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు. ప్రభుత్వ వైద్యశా లలో చికిత్స నిమిత్తం ఇక్కడా కాన్పు చేయడం కాష్టాంతరంగా ఉండడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యాశాలకు వైద్యాధికారులు పంపించేందుకు సిద్ధం చేశారు. పురటి నొప్పులతో భాదపడుతున్న నాగేంద్రమ్మకు పిండం ఉమ్మనీరు అప్పటికే మొత్తం పోవడంతో పరిస్థితి చేయిదాటి పోయో ప్రమాదంగా ఉందనే విషయాని తెలుసు కున్న వైద్యులు 108 వాహనంలో కర్నూలు తీసుకెళ్లాల్సి ఉంది. ఆత్మకూరు నుంచి బయలు దేరిన 108 వాహనం పాములపాముడు ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకోవాలని వాహనంలోనే ఉండే కొందరు వైద్య సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. కర్నూలుకు వెల్లకుండా ఉన్నతా వైద్యాధి కారులకు తెలియకుం డానే మార్గం మధ్యలో 108 వాహనదారులు చేసిన నిర్లక్ష్యానికి చెంచు గిరిజన ప్రాణం పోయింది. పాములపాడు ప్రభుత్వ వైద్యాశాల నుంచి తిగిరి మళ్లీ ఆత్మకూరు వైద్యశాలకే తరలి వచ్చారు. చిన్న పిల్లల వార్డులో వైద్యాధికారికి చూపించడంతో బిడ్డ జన్మను ఇవ్వకముందే ప్రాణం పోయిందని వైద్యులు చెప్పడంతో జన్మనిచ్చిన కన్నతల్లి సొకసంద్రంలో కన్నీరుమున్నీరైయ్యారు. మెరుగైన వైద్యసేవలు అందించా లనే లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం ముందుకు వెళ్తాంటే చెంచు గిరిజన గూడెలలో మహిళలకు గర్భవతులకు సరైన వైద్య సేవలు అందకపోవడంతో జన్మనిచ్చే సమయంలోనే చెంచు గిరిజనుల బిడ్డల ప్రాణాలు గాలిలో దీపంలా మారిందని చెప్పవచ్చు. ప్రాణం విలువ తెలిసిన వారు కష్టమైన వైద్యంను అందించి జన్మనిచ్చే తల్లికి బిడ్డను చూసు కునే విదంగా వైద్యాధి కారులు సహకరిస్తారు. కష్టంతార కాన్పులు ఉండడంతో గిరిజనుల జాతి అంతరించిపో యోందుకు ఇది ఇక నిదర్శనమని చెప్పవచ్చు.

## స్పందన అర్జీల రీఓపన్‌పై వివరణ ఇవ్వండి - జిల్లా కలెక్టర్ డా జి.సృజన




**కర్నూలు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** స్పందన అర్జీల పరిష్కారం విషయంలో అధికారులు మరింత స్పష్టత చూపించి అర్జీదారులకు పూర్తి స్థాయిలో వివరణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.సృజన సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి రెవెన్యూ తదితర అంశాలపై తహశీల్దార్లు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ, సర్వే సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా రెవెన్యూకి సంబంధించి 157 రీ ఓపెన్ లో ఉన్నాయని రీ ఓపెన్ కి సంబంధించి ముఖ్యంగా కర్నూల్ రూరల్ లో 18, ఆదోని 5 , ఆస్పరి 11, ఓర్వకలు 12, గొనేగండ్ల 9, హొలగుంద 8, మద్దికేర 8, దేవనకొండ 8 రీ ఓపెన్ కేసులు ఉన్నాయన్నారు. మరి ముఖ్యంగా రీ ఓపెన్ అయిన వాటికి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని, అర్జీదారులను పిలిపించి వారు సంతృప్తి చెందే విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు ఇచ్చిన ఎండార్స్మెంట్ కు తగిన అక్నాలెడ్జ్మెంట్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమం చాలా ముఖ్యమని స్పందనకు ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కరించాము, పెండింగ్‌లో ఎన్నిఉన్నాయి, బియాండ్ ఎస్ఎల్ఏ లో ఎన్ని ఉన్నాయి, ఎన్ని రిఓపెన్ అయ్యాయి అనే సమాచారాన్ని ప్రతి తహసిల్దార్ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కర్నూలు జిల్లాలో భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని అసైన్ చేయుటకు గాను జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ 3425 మంది లబ్ధిదారులకు 4116 ఎకరాలు పంపిణీ చేయుటకు ఆమోదించడం జరిగిందని, జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ ద్వారా గుర్తించిన 3425 మంది లబ్ధిదారులకు సంబంధించి ప్రతి ఒక్క లబ్ధిదారుడిని 6 స్టెప్ వాలిడేషన్ కింద వెరిఫై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వే కి సంబంధించి మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టాలని లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా జి.సృజన అన్ని మండలాల తహసిల్దార్లను, సర్వేయర్లను అదేశిం చారు. రీ సర్వే పనులను అనుకున్నంత వేగవంతంగా చేయడం లేదని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ఇచ్చిన గడువు కంటే ఎక్కువ సమయం తీసుకుంటు న్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాలను సాధించకుంటే సంబంధిత వారి మీద చర్యలుతప్పవన్నారు. కార్యక్రమంలో ఎడి సర్వేయర్ మనీకన్నన్, కె ఆర్ సి సి డెప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



2లో

## రెండు రోజుల్లో.. మూడు రోడ్డు ప్రమాదాలు..!

- ఇద్దరు వ్యక్తులు మృతి.. ఆరుమందికి గాయాలు
- అధికారుల అలసత్వమా.. ప్రయాణికుల నిర్లక్ష్యమా
- ప్రమాదాల నివారణలో విఫలమవుతున్న అధికారులు

మంత్రాలయం మండలంలో గత రెండు రోజుల్లో మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి.ఇవికూడా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే విజయదశమి పర్వదినాల్లో జరగడం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా ఈ ప్రమాదాలు జాతీయ రహదారి 167 పైనేజరుగుతుండడం గమనించదగ్గ విషయం. అయితే ఈ రోడ్డు ప్రమాదాలకు కారణాలు మాత్రం అధికారులు గుర్తించక పోవడంతో తరచూ ఈ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఉన్నాయి. అధికారుల అలసత్వం ప్రయాణికుల నిర్లక్ష్యం కారణంగా పలువురు భక్తులు,ప్రయాణికులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు.ఈ రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన సంబంధిత అదికారులు మాత్రం ప్రమాదాలు నివారించడంలో తీవ్రంగా విఫలమవు తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు...

## నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు..!

- మూడెకరాల్లో పత్తిపంట సాగు
- పంట చేతికి రాక నష్టపోయిన రైతన్న

**పెద్దకడబూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన రైతు బుడ్డాకృష్ణ తనకున్న మూడెకరాల పొలంలో గాయత్రిగోల్డ్ అనే పత్తివిత్తనాలు కొనుగోలు చేసి పత్తిపంట సాగుచేసినా చెట్టు పెరిగాయే తప్ప కాపు కాయలేదని రైతు వాపోయాడు.పంట సాగుకు సుమారు రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టానని అయితే కనీసం కూలీలకు కూడా డబ్బులు రాలేదని గాయత్రి గోల్డ్ కంపెనీ తనకు నకిలీ విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచారనిఆవేదన వ ్యక్తం చేశాడు.ఈ విత్తనాలను పాండురంగ డీలర్ షాప్‌ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు.పంటకు కావలసిన మందులు, ఎరువులు పూర్తిస్థాయిలో పెట్టినా పంటరాక పోవడంతో తాను అప్పులపాలు కావాలి ్సవచ్చిందన్నారు. నకిలీ విత్తనాలపై మండల వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతు పేర్కొన్నాడు. నకిలీ విత్తనాలు అంటగట్టిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని రైతు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# దేవరగట్టు బన్ని జైత్రయాత్రలో.. అపశ్రుతి..!

**(తరువాయి)** అలాగే మాలమల్లేశ్వరస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా జరిగే బన్ని ఉత్సవంలో పోలీసులు 1100మంది వచ్చి అదుపుచేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నాలన్నీ విఫలమై భక్తులు సాంప్రదాయానికే ఎక్కువగా మొగ్గు చూపడం విశేషంగా మారింది. బన్ని ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఆయా గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. సదస్సులు మాత్రం పటాపంచలై చివరకు దేవరగట్టులో రక్తపాతం వరకు రావడం అనవాయితీగా మారింది. శ్రీ మాలమల్లేశ్వర స్వాముల జైత్రయాత్రలో కర్రలు మొగలాయి యుద్ధాన్ని తలపించింది. మంగళవారం అర్ధరాత్రి దుర్రుగోపరాక్ అంటూ ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర బుధవారం తెల్లవారుజాము వరకు ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి కాగడాలు, రింగుకర్రల శబ్దంతో మారుమోగిపోయింది. ఉత్సవాలు నిర్వహించే నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాలతో పాటు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాలైన నిట్రవట్టి, బిలేహాలు, విరుపాపురం, ఎల్లార్తి, సులువాయి, అరికెర, అరికెర తాండ, లింగంపల్లి, హొళగుందతో పాటు 15గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బన్ని ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్రా, కర్ణాటక మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షలకుపైగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు.

**మణిమల్లాసుర రాక్షసులకు గొరవయ్యల తొడ నుండి రక్తాభిషేకం :** రాక్షసపడ వద్ద సాంప్రదాయబద్దంగా జరుపుకునే ఖాండబీర గొరవయ్య కుడి తొడ నుండి తీసిన రక్తం సమర్పించడంతో మణిమల్లాసుర రాక్షసులు చల్లబడ్డారని భక్తులు తెలియజేశారు. అనంతరం అక్కడ నుండి తెల్లవారుజామున 6.30గంటల నుండి ఎదురు బవసన్నగుడి వరకు బన్ని జైత్రయాత్ర చేరుకుంది.

**భవిష్యవాణి వినిపించిన గిరి మల్లయ్యస్వామి-ఆసక్తిగా ఎదురుచూసిన భక్తజనం :** దసరా బన్ని ఉత్సవాల్లో చెప్పుకోదగ్గ మరో విశేషం గిరి మల్లయ్య స్వామి భవిష్యవాణి. ఈ భవిష్యవాణిలో గొరవయ్యల కేరింతల నడుమ ఆలయ ప్రధాన అర్చకుడు గిరి మల్లయ్య స్వామి కన్నడ ప్రాంతీయ భాషలో గంగి వలదండిగే నింతూ నాలుక్కభాగ మాడల మూరు ఆరు..ఆరు వర్ణ..ఆదితూ నాగనహళ్లి పత్తి రూ.7,700లు, జొన్నలు 4,100లు పలుకుతుందని భవిష్యవాణి చెప్పడంతో గిరి మల్లయ్య స్వామిని భక్తులు చప్పట్లతో అభినందించారు. అక్కడి నుండి తిరిగి బన్ని జైత్రయాత్ర మరింత ఆకర్షణగా నిలిచింది. చివరకు బన్ని జైత్ర యాత్ర సింహాసన కట్ట వద్ద స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించడంతో భక్తులు చప్పట్లతో జైత్రయాత్రను విరమించుకున్నారు. అర్ధరాత్రి కాగడాల వెలుతురులో ఒక వర్గం, మరో వర్గంపై కాగడాలు విసురుకోవడంతో భక్తులు చెల్లాచెదురై ఒకరినొకరు తోసుకుని గాయాలపాలయ్యారు. కళ్లు, చేతులు, మెడ, వీపు కాగడాలు కాలి గాయాలపాలైన వారు స్వామి వారి బండారు అంటించుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్బంగా ఎస్పీ కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌లు సిసి కెమెరాపుటేజ్‌ను పర్యవేక్షించారు. కొద్దిసేపు భక్తుల కోలహలాన్ని తిలకించారు. భక్తులు మాత్రం భారీ వాహనాలతో మినహాయించి ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనం, ఆటోలు, ట్రాక్టర్ల ద్వార దేవరగట్టుకు చేరుకున్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కు ఆలయ నిర్వాహకులు బండారు అందించారు. ఆదోని, పత్తికొండ డిఎస్పీలతో పాటు దాదాపు 1100మంది దాక సిఐలు, ఎస్ఐలు, సివిల్ పోలీసులు, ప్రత్యేక బలగాలు, మహిళా పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. బన్ని ఉత్సవాల్లో అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించడానికి దాదాపు సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

# రెండు రోజుల్లో.. మూడు రోడ్డు ప్రమాదాలు..!

**మంత్రాలయం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

మండలంలో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే తమిళనాడు రాష్ట్రం, కాంచీపురంకు చెందిన అంబర సన్ అనే వ్యక్తి తమ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో కల్లుదేవకుంట గ్రామ సమీపంలో ఓ కంటైనర్ ఢీకొని అంబర సన్ అక్కడికక్కడే మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులైన గాయత్రి, ఉమా పార్వతి, సూర్య, అలేఖ్య అనే నలుగురు కుటుంబ సభ్యులు తీవ్రగాయాలపాలై ప్రస్తుతం కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా బుధవారం రాయచూరు పట్టణానికి చెందిన ఉదయ్‌కిరణ్, అనిల్ కుమార్ అనే ఇద్దరు యువకులు శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి వెళుతూ మాధవరం గ్రామంవద్ద బెంగళూరు పట్టణానికి చెందిన శ్రీనివాసమూర్తి కారులో వస్తూ ఎదురుగా వస్తున్న యువకుల స్కూటర్‌ను ఢీకొనడంతో ఈ ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఇద్దరు యువకులురాయచూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే కల్లుదేవకుంటలో కారును ఢీకొని వ్యక్తి మృతికి కారణమైన కంటైనర్‌ను అధికారులు వేరే స్థలానికి తరలించకుండా అక్కడే ఉండడంతో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన తెలుగు మోహన్ మంత్రాలయం నుండి ఎమ్మిగనూరుకు వెళుతూ కంటైనర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో రెండురోజుల్లో మూడు రోడ్డు ప్రమాదాలు సంభవించి ఇద్దరు అమాయక వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఇంత తీవ్రంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత రోడ్డు రవాణాశా అధికారులు, మోటర్ వెహికల్ శాఖ అధికారులు మాత్రం ఈ ప్రమాదాలను నివారించడంలో చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంతో నడపడం, కండిషన్‌లేని వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాల లైసెనస్‌లు ఇవ్వడం తదితర కారణాలతోనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలను నివారించి భక్తులుప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరతున్నారు.

# మెరుగైన సేవలు అందించేందుకు ఐసిఐసిఐ శాఖ ప్రారంభం

**కర్నూలు మున్సిపల్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నంద్యాల పట్టణంలోని టెక్కెలో ఐసిఐసిఐ బ్యాంకు శాఖను ఏర్పాటు చేసి శాఖ సిబ్బంది తెలిపారు. నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా తమశాఖను ప్రారంభించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నగరంలో బ్యాంకుకు ఇది రెండవశాఖ. ఉదయం 9.30 గంటల నుంచి పనిచేస్తుంది. సోమవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 3 గంటల వరకు పనిచేస్తుంది. నెలలో మొదటి, మూడవ, ఐదవ శనివారాల్లో పనిచేస్తుందని వెల్లడించారు.

# భూ రీసర్వే పై అలసత్వం తగదు - ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్25, ప్రభాతవార్త:** ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న భూ రీసర్వే కార్యక్రమం పై అధికారులు అలసత్వం వహించవద్దని బనగానపల్లె మండల ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి సూచించారు. బుధవారం కిషోర్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు మండలంలోని వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెండవ ఫేజ్‌లోబీరవోలు, నందివర్గం, విఠలాపురం, అప్పలాపురం, కాపులపల్లె, వెంకటాపురం, యనకండ్ల, చెరువుపల్లె, పాతపాడు గ్రామాల్లో రీసర్వే చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో రీ సర్వే నవంబర్ 28వ తేదిలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మొదటి ఫేజ్‌లో జరిగిన తప్పొప్పులు రెండవ ఫేజ్‌లో జరగకూడదని వారిని హెచ్చరించారు. అలాగే భూ రీసర్వే జరిగిన గ్రామాల్లో తానే స్వయంగా వచ్చి ఆ గ్రామాలను పరిశీలిస్తానని పేర్కొన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. అదే విధంగా రీసర్వే జరిగే పొలాలకు సంబంధించిన రైతులకు ముందుగానే సమాచారాన్ని ఇవ్వాలన్నారు. రీసర్వే అనంతరం ఆయా రైతులకు సంబంధించిన పొలం పాస్‌బుక్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫోటో, సెల్ నంబర్ తప్పకుండా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేంద్ర, సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, వీఆర్వో సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్‌రెడ్డి, సురేంద్ర, మధు, ప్రసాద్, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం



**మంత్రాలయం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధి లోని రచ్చుమర్రిలోని ఎం.తాండ రోడ్డువద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు బుధవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కోసిగి మండలం దొడ్డిబెళగల్ గ్రామానికి చెందిన మంజునాథగౌడ్ అనేవ్యక్తి స్కూటర్‌పై కర్ణాటక మద్యం తీసుకువస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో దాడిచేసి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ వ్యక్తి వద్దనుండి 384 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. స్కూటర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. వీరివెంట కానిస్టేబుల్ వీరాంజినేయులు ఉన్నారు.

# శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్25, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలో దాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి



**మంత్రాలయం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై నవంబర్ 8వ తారీఖున నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబిర్‌భాష అన్నారు. బుధవారం మంత్రాలయంలో ఎఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బిజెపి నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చెప్పారు. అనేక పోరాటాలు, 32 మంది బలిదానాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని బిజెపి ప్రైవేటీకరణ చేస్తామనడం చాలా దారుణమన్నారు. నవంబర్ 8వ తారీఖు నాటికి కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలు 1000 రోజులు అవుతున్న సందర్భంగా ఈ విద్యాసంస్థల బంద్‌ను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి థామస్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు, వీరేష్, కేశవ్, రమేష్, సుధీర్, మోహన్, భీమేష్‌లుపాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి వైసిపితోనే సాధ్యం



**తుగ్గలి, అక్టోబరు 25, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి వైసిపితోనే సాధ్యమని వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి, యువ నాయకుడు శేకర్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్‌సి కాలనీలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణపు పనులు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ సహకారంతో సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. సిసిరోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ పురుషోత్తంతో పాటు మరింతమంది వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రణాళిక అమలుకై చేపట్టిన జీపు జాతను జయప్రదం చేయండి



**నందికొట్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రజా ప్రణాళిక అమలుకై ఈ నెల 28, 29న చేపట్టిన జీపు జాతను జయప్రదం చేయాలని సి.పి.ఎం. నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జీపు జాత పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు పేదలకు రూ.1కే పేదలకు ఇవ్వాలి, 300 యూనిట్లు ఉచిత స్మార్ట్ మీటర్లు వద్దు, ట్రూ ఆప్ చార్జీలు రద్దు చేయాలన్నారు. రూ.400లకే గ్యాస్, రూ.60లకే లీటర్ పెట్రోల్, డీజిల్, ఇసుక ఉచితం, అందరిఇక సంక్షేమ పెన్సన్లు, రేషన్ కార్డులు, పేద మహిళలకు ప్రత్యేక సహాయొం, బూమిలేనిఇ వక్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు రెండు ఎకరాల భూమి సేకరించిన భూముల్లో పరి శ్రమలు లేదంటే రైతులకు తిరిగి ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో 200 రోజులు పని 600లు వేతనం అనేక సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన జీపుజాతను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్, బెస్తరాజు, ఓబులేష్, గోపాలక్రిష్ణ, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# పరుగులు పెడుతున్న ఉల్లిధరలు




**కర్నూలు అర్బన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రెండు నెలల కిందట ఉహించని ధర పలికిన టమాటాలు అదే కోవలోనే నా వంతు వచ్చిందని పరుగులు పెడుతున్న ఉల్లి లొల్లి కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో కొన్ని రోజులుగా ఉల్లి ధరలు రోజురోజుకి పైకి ఎగబాకుతూ రైతు సోదరులకు ఆనందాన్ని ఇస్తున్నాయి. అయితే రెండు నెలల కింద వరకు టమాటాలు ఎంత ధర పలికినాయో గుర్తించుకొని అదేవిధంగా ఉల్లి కూడ అదేధరలు పలుకుతాయోనని వినియోగదారులు భయపడుతున్నారు. దీనికి కారణంగా వర్షాభావ ప్రభావం తక్కువగా ఉండడంతో పాటు అటు కొనుగోలుదారులు ప్రజలు బాధపడుతున్నారు. దిగుబడి రావడంతోటి ఉల్లికి వేలంలో మంచిధరలు లభిస్తున్నాయి. ముందు ముందు వర్షాలు పడక పంటల దిగుబడి తక్కువయితే నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని ప్రజలు బేంబేలెత్తుతున్నారు. అయితే మూడు రోజుల కిందట ఉల్లి పలికిన రేటు దసరా పండుగ సెలవుల తరువాత అనుహ్యంగా గరిష్టధర రూ.4559లు పలకడం రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ కొనుగోలు దారులు ప్రజలు రోజు రోజు పెరుగుతున్న ధరలకు దిగ్భాంతపోయారు. ఇప్పటికైనా వీటిని గమనించి అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోనుగోలు దారులు ప్రజలు కోరుతున్నారు.

# దర్గా నిర్మాణానికి ఆర్థికసాయం అందజేత



**నందవరం, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ప్రతివ్యక్తి తనలోకి తాను ప్రయణించడానికి జీవిత పరమార్థం తెలుసుకోవడానికి అధ్యాత్మికథను మించిన మరోమార్గం లేదని పూలచింత శ్రీవరబండే గురుమఠం ఉప పీఠాధిపతి బండే గురుస్వామి, ఆయన సతీమణి గ్రామ సర్పంచ్ అక్కమ్మ అవ్వ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పూలచింత గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దర్గాకు రూ.20 వేలు తనవంతు ఆర్థికసాయం అందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అన్నిమతాల భక్తికి అధ్యాత్మికక్షేత్రాలే పురోగతి చేయూతనిస్తున్నాయన్నారు. తద్వారా మతాల మధ్య వైరం పోయి ఐక్యమత్యమే మహాబలం, భారతీయులంతా ఒక్కటే అనే కార్యచరణ ప్రణాళికకు ప్రతికులం, మతం ప్రాంతం అనే బేధాలు లేకుండా ప్రతిఒక్కరు కలిసి పోవాలన్నారు. భిన్నమతాల భక్తి, అధ్యాత్మిక రంగాల వైభవానికి అనుచరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో దర్గా పెద్ద గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్25, ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి (జ్వాలవీరభద్ర స్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామి వారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది. తరువాత వీరభద్ర స్వామికి పంచామృతాలతోనూ, ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

# ఎస్ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**గడివేముల, అక్టోబర్25, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఆర్ ఎంటర్ ప్రైజస్ షో రూమ్‌ను బుధవారంనాడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ ఎంటర్ ప్రైజస్ ప్రొప్రేటర్ కె.శివసాయి మాట్లాడుతూ అపోలో టైర్స్, జేకే టైర్స్, సీయెట్ టైర్‌లను మండల ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకుఉ పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్.భీమా పేదలకు ఓ వరం



**నందికొట్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** పట్టణంలోని హాజీనగర్ 27వ వార్డులో నివాసం ఉంటున్న పద్మావతమ్మ(36) ఇటీవలే మృతి చెందింది. అయితే ఆమె వై.ఎస్.ఆర్.భీమా చేసి ఉండడంతో ఆమెకు మంజూరు అయిన భీమా రూ.10వేలను వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్, వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్ గౌరి మృతిరాలు కుటుంబ సభ్యులను పరామర్శించి నగదను అందజేశారు.

# పారిశుద్ధ్యమే పట్టణాభివృద్ధికి మూలం



**నంద్యాల విద్య, అక్టోబరు 25, ప్రభాతవార్త:** పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులతో తిరిగుతూ వీధులు బాగుంటేనే పట్టణం బాగుంటుందని పట్టణం బాగుటుంటే మున్సిపాలిటి కూడ అభివృద్ధి దిశలో పయనిస్తుందని ఇందుకు కార్మికుల కృషి అభినందనీయమని మున్సిపల్ అసిసెంటు కమిషనరు వెంకటదాసు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటి వార్డుల వెంట అకస్మీక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పారిశుద్దకార్మికులు చేసే పనులను అభినందించారు. వారిపై సచివాలయ సిబ్బంది పెత్తనాలు కొనసాగించడం మంచిదికాదన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని అదేశించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# కరువు సహాయ చర్యలు చేపట్టండి



**పత్తికొండ, అక్టోబర్25, ప్రభాతవార్త:** కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య అన్నారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజనల్‌లో సరైన వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నరన్నారు. అరకొరగా కురిసిన వర్షాలకు సాగుచేసిన పంటలు ఎండిపోవడంతో తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాలను అంచనావేసి ఎకరాకు రూ.40వేలు ప్రకారం పంట నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పత్తికొండ నియోజకవర్గ రైతు మహాసభలను జయప్రదం చేయాలని ఈనెల 29వ తేదిన తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్‌లో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలుకా స్థాయిలో ఈ సభలను విజయవంతం చేయాలని ఆయన రైతులకు, రైతు సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. మాజీ సీపీఐ జిల్లా కార్యదర్శి బీమలింగప్ప, రైతు సంఘం నాయకులు పెద్దఈరన్న, సుల్తాన్, కారుమంచి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఉమాపతి, మాదన్న పాల్గొన్నారు.

# 27న వాల్మీకి విగ్రహం ప్రారంభం



**పెద్దకడబూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట ఈనెల 27వ తారీఖున చేపడుతున్నట్లు వాల్మీకి సంఘం నాయకులు బోయ నరసింహులు, బోయ కడబూరులు బుధవారం విలేకరులకు తెలిపారు. నూతన వాల్మీకి విగ్రహం ప్రారంభోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు వాల్మీకి బంధుమిత్రులు, రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో హాజరుఅవుతున్నట్లు చెప్పారు. పూజారుల చేత ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీశైల మల్లన్న.. పడితరంపై..వారి పనితనం..!?

**(తరువాయి)** ఎవరికి ఎ లాబాపేక్ష లేనిదే గుట్టు అంతా గఫ్‌చుఫ్ అన్నట్లు అదికారులు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. అదే విదంగా సరుకును ఎప్పుడు దిగుమతి చేసిన తదుపరి కోనుగోలు చేసిన ముడి సరుకును కమీషనర్ కార్యలయంకు శాంపిల్స్‌ను కూడా పంపాల్సి ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈక్రమంలోనే దేవదాయశాఖ కమీషనర్ కార్యలయంకు శ్రీశైలదేవస్థానం వారు కోనుగోలు చేసిన సరుకులను క్వాలిటి కంట్రోలుకు, ఆహర పరిక్షా కేంద్రంలో పరిక్షలు చేసేందుకు పంపాల్సి ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నిబంధనలు ప్రక్రియ అంతా పాటిస్తున్నారా అంటే మచ్చుకైన కానరావడంలేదన్నది ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. మాకు మేమే సాటి అనే ఫందాలో వ్యవహరిస్తున్న సూత్రదారులపై దేవదాయశాఖ ఉన్నతాదికారులు చోరువచూపి సర్క్యులర్ మార్గదర్శకాలను అమలు జరుపుతున్నారా లేదా అనేది సమగ్రస్థాయిలో విచారణ జరిపి మల్లన్న ఆదాయంకు గండికోట్టేవారేవరన్నది నిగ్గు తేల్చి పాత్రదారులపై చర్యలు గైకోనాల్సిన అవసరం ఎంతైన ఉందని మల్లన్న భక్తులు కోరుతున్నారు.

## చంద్రబాబు సురక్షితంగా త్వరగా బయటకు రావాలి



**తుగ్గలి,అక్టోబరు 25,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సురక్షితంగా త్వరగా బయటకి రావాలని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆద్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీరాముల దేవాలయం,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు మండలంలోని టిడిపి నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును కక్ష్యపూరితంగా అరెస్టు చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. చేసిన పాపం ఊరికే పోదని అంతకు అంత అనుభవించాల్సిన సమయం వస్తుందని దుమ్మెత్తిపోశారు. చంద్రబాబు అరెస్టును భరించలేక అనేకమంది టిడిపి కార్యకర్తలు,సానుభూతి పరులు మృతిచెందడం జరిగిందన్నారు. వారి కుటుంబాలను చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పరామర్శిస్తూ వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు శివరాముడు,చక్రపాణి,ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్,తెలుగు మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ,కృష్ణమూర్తిచౌదరి,యూనిట్ ఇంచార్జ కృష్ణ,తెలుగు యువత అధ్యక్షులు సత్యప్రకాష్,ఏకాంబరం, జొన్నగిరి బాలన్న,కృష్ణ,అంజి,ఉప్పర్లపల్లి టైలర్ కంబగిరి,బాబు,ఏకాంత,నల్గొండ మునేశ్వర్‌గౌడ్,ముత్యాల సర్పంచ్ తలారి రామచంద్ర,నాగేష్,జి ఎర్రగుడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి,సుభాష్ చంద్ర,తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రేట్ ఆర్టిస్ట్ అవార్డుకు ఎంపికైన దేశెట్టి చిత్రం



**నందికొట్కూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త:** విశాఖపట్టణం చోడవరం చిత్రకళా నలయం ఆరవ వార్షికోత్సవం సంధర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలో దేశెట్టి శ్రీనువాసులు వేసిన చెట్లను నరక వద్దు-మాన వాళికి ముప్పు తేవద్దు అనే సందేశాత్మకమైన చిత్రానికి అవార్డు దక్కినట్లుగా నిర్వాహకులు బొడ్డేటి సూర్యనారాయణ వాట్సాప్ ద్వారా సమాచారం వచ్చిందని దేశెట్టి శ్రీనువాసులు తెలిపారు. వచ్చే నెల 4వ తేదీన బహుమతి పంపిణి జరుగుతుందని ఆయన తెలిపారు. శ్రీనుకు గతంలో కూడ అనేక బహుమతులు వచ్చాయి. జాతీయ అవార్డు రావడంపై పలువురు ఆయనను అభినంధించారు.

## విభజన హామిలు అమలు చేయాలని మోఢీపై ఒత్తిడి తేవాలి - విద్యాసంస్థలు బంద్



**నంద్యాల, అక్టోబరు 25, ప్రభాతవార్తః** దేశంలో అయా రాష్ట్రాల్లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా బిజెపి ప్రభుత్వం తనకు అనుకూలంగా వ్యవహారిస్తుందని విద్యార్థి సంఘ నాయకులు అందోళన వ్యక్తం చేశారు. బుధవారం విద్యార్థి సంఘ నాయకులు ఎఐవైఎఫ్, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల అధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో వామపక్ష యువజన సంఘాల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. లెనిన్‌బాబు, ఎస్ఎండి రఫీ, రాంబాబు, నాగరాముడు, ధనుంజయుడు, శివ, నిరంజన్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ 32 మంది విద్యార్థి యువజనుల ప్రాణత్యాగాలతో ఏర్పాటు చేశారని ప్రైవేటీకరణను అడ్డుకుంటామని పేర్కొన్నారు. అందుకు నిరసనగా నవంబరు 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ తలపెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన హామిల మేరకు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోఢీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాలు, దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారని అరోపించారు. ఈనెల 29న నంద్యాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ, షాహిద్, రవితేజ, ఆనంద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయ్యాలి



**కొత్తపల్లి,అక్టోబర్25,ప్రభాతవార్త ;** సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయ్యాలని ఎంపీపీ కుసుమలత,జడ్పిటిసి సభ్యులు సో ముల సుధాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ,వ్యవసాయం, పశుసంవర్ధక,విద్యాశాఖ, వైద్య, అరోగ్యశాఖ,పంచాయతీరాజ్, ఉపాధిహామి, మత్స్యశాఖ,ఐటీడీఏ, స్త్రీ,శిశు సంక్షేమశాఖ,గృహ నిర్మాణశాఖ, వెలుగు,రవాణశాఖ,అటవీశాఖ, నీటిపారుదల శాఖ తదితర శాఖల అధికారులు గత మూడు నెలలుగా చేసిన ప్రగతి నివేదికను సభలో చదివి వినిపించారు.సచివాలయ సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్నామని ఎర్రమఠం గ్రామసర్పంచి బాలఎల్లయ్య అధికారుల దృష్టికి తెచ్చారు.ముసలిమడుగు గ్రామంలో బీసీ కాలనీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని ఆ గ్రామసర్పంచి జమీలాబీ సభ దృష్టికి తెచ్చారు.కపిలేశ్వరంలో అంగన్వాడీ కేంద్రం భవనం లేక మత్స్యశాఖ భవనం లో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారని,అలాగే పాలెంచెరువులో ఇరుకు భవనంలో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తుం డటంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని,ఎదురుపాడు గ్రామంలో వర్షంవస్తే పాఠశాల భవనం పైకప్పు లీకేజీ తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జడ్పిటిసి సభ్యులు సోముల సుధాక ర్‌రెడ్డి సభ దృష్టికి తెచ్చారు.చెంచులకు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో ఇతరులు సాగుచేసుకుంటున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి చెంచులకు న్యాయంచేయాలని కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యులు అలీభాషా సభ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ సూచించారు.ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడీవో మేరి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ(రంగ),చిమ్మె జయమ్మ, ఆయా గ్రామాల సర్పంచిలు,ఎంపీటీసీ సభ్యులు,మండల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి

**కౌతాళం రూరల్, అక్టోబర్25, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం రైతులకు ఎందుకు సక్రమంగా సాగునీరు అందించడంలేదని టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మండలంలోని పొదలకుంట గ్రామం వద్ద తుంగభద్ర ఎల్ఎల్‌సీ సాగునీటి కాలువను చివరి ఆయకట్టుకు నీరు అందక ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే అధికారులు గానీ, వైసీపీ ప్రభుత్వ నాయకులు గానీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రైతులు చాలా ఖర్చులతో పెట్టుబడి పెట్టి పంట కోత కోసే సమయంలో నీరు లేకపోవడం వల్లచాలా పంటలు ఎండిపోతుంటే వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి కనబడడంలేదా అని ప్రశ్నించారు. పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు తక్షణమే వరి రైతులకు ఎకరాకు రూ.50 వేలు, మిరప రైతులకు ఎకరాకు రూ.1.50 లక్షలు, పత్తి రైతులకు ఎకరాకు రూ.7 వేలు సాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, టీఎనఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, శివప్పగౌడ్, డాక్టర్ రాజానంద్, పొదలకుంట సర్పంచ్ రంగస్వామి, హాల్వి ఉసేని పాల్గొన్నారు.

## ప్రజారక్షణ బస్సుయాత్రను జయప్రదం చేయండి



**పత్తికొండ,అక్టోబర్25,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం వెనుకబడిన ప్రాంతమని ఈనెల 30వ తేదిన ఆదోని నుండి ప్రారంభమయ్యే బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు దస్తగిరి,గోపాల్,బూర్గుల రాముడు,ఆవాజ్ కమిటీ చాంద్‌బాషా,వ్యవసాయ కార్మిక సంఘం తాలుకా నాయకుడు నరసింహుడు,ఐకేపీ సంఘం నాయకులు బ్రహ్మయ్య,పెద్దకాశీంలు బుధవారం బసు స్సయాత్ర పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని పడమర ప్రాంతాలైన ఆదోని,పత్తికొండ ప్రాంతాల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఈ పడమర ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని వారు విమర్శించారు.పాలకులు,పార్టీలు ప్రజలను తమ ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యమన్నారు.జిల్లా భవిష్యత్తును సమగ్రాభివృద్ధి చేసుకునేందుకు ప్రజలందరు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు.విద్య,వైద్యంలో వెనుకబాటుతనం ఉందని తాజా వనరులు,ఎన్నికల సమయంలో పాలకులు హామీలు ఇస్తున్నారు తప్పా అభివృద్ధి చేయడం శూన్యమన్నారు.ఇలాంటి పాలకులకు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశ్వరరెడ్డి,మధుప్రసాద్,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యసేవలు...... ఆరోగ్యసురక్ష



**నందవరం, అక్టోబరు 25, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నందవరం ఆరోగ్యకేంద్ర పరిధిలోని సచివాలయం 1లో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ఎంపిడిఓ దశరథరామయ్య నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు గ్రామ ఉప సర్పంచ్ శివారెడ్డి గౌడ్, గ్రామ సర్పంచ్ తోట సావిత్రి పాల్గొన్నారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం నాణ్యమైన వైద్యం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికి ఎంతో మెరుగైన వైద్యసేవలు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజల వద్దకే వైద్యులను పంపి వైద్యసేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం కింద ప్రభుత్వం వైద్యులను ప్రభుత్వం గడప వద్దకు పంపింది. వైద్యపరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు మందులను, రోగులకు పంపిణి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్ దత్తాత్రేయ గౌడ్, యల్లాగౌడ్, వైద్యాధికారి సౌజన్యలత, బలరాం, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, వాలంటీరులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేయాలి



**గడివేముల, అక్టోబర్25, ప్రభాతవార్త ;** ప్రభుత్వం సీపీఎస్, జీపీఎస్‌లను తక్షణమే రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిపే రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌లను స్థానిక జెడ్పీ పాఠశాలలో ఏపటీఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు 57 ప్రకారం 2004 కంటే ముందు నోటిఫికేషన్‌తో నియామకమైన 2003 డీయస్సీ ఉపాధ్యాయులకు, పోలీసులకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రతినెల ఒకటో తేదీనే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, పెన్షనర్‌లకు వేతనాలు అందేలా చూడాలన్నారు. ప్రాథమిక విద్య నాశనం అవ్వడానికి కారణమైన జీవోనంబర్ 117ను వెంటనే రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థికపరమైన బకాయిలు పీఎఫ్, లోన్‌లు, ఏపీజీఎల్ఐ లోన్లు, తుది క్లెయిమ్స్, సరెండర్ నగదు బిల్లులను, డీఏ బకాయిలు అన్ని కలిపి దాదాపు 30 వేలకు పైగా ఉన్న ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి ఆవుల మునిస్వామి, గడివేముల మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.బాలస్వామి, మానపాటి రవి, సీనియర్ నాయకులు రాంపుల్లారెడ్డి, ప్రతాపరెడ్డి, మల్లికార్జునయ్య, మారెన్న, శ్రీరాములు, మహిళా ప్రతినిధులు కవిత, చంద్రావతి, పుష్పకుమారి, ఆదిశేషమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ, హరిత తదితరులు పాల్గొన్నారు.

## రేపు యాగంటిలో బహిరంగ వేలాలు



**బనగానపల్లెరూరల్,అక్టోబర్25,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు ఈనెల 27వ తేది శుక్రవారం ఉదయం 11గంటలకు ఆలయం ప్రాంగణం నందు తలనీలాలు ప్రోగుచేసుకొనుటకు అదే విధంగా సగభాగం కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొనుటకు బహిరంగ వేలాలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా వారు మాట్లాడుతూ లీజు కాలపరిమితి నవంబర్ 13,2023 నుండి నవంబర్ 12,2024 వరకు ఉంటుందని వారు తెలిపారు.అలాగే ఈ బహిరంగ వేలం పై ఆసక్తి కలిగిన వారు రూ.50వేలు డిపాజిట్‌చేసి వేలంపాటలో పాల్గొనవచ్చునని వారు తెలిపారు.ఈ వేలంపాటలో హెచ్చుపాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే మొత్తం నగదు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలను తెలుసుకొనుటకు ఆలయ కార్యాలయ ంలో సంప్రదించాలని వారు తెలియజేశారు.

## పుస్తకపఠనం విజ్ఞానానికి సోపానం - డిఎస్పీ శ్రీనివాసరావు




**ఆత్మకూరు అక్టోబర్25,ప్రభాతవార్త:** పుస్తక పఠనంతో విలువలతో కూడిన విజ్ఞానం వస్తుందని ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆత్మకూరు గ్రంధాలయానికి దాత శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక విరాళ కార్యక్రమానికి డిఎస్పీ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ముందుగా పూలమాలలతో దుశ్శాలవలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ తరుచు పుస్తకాలు చదవడం వలన తెలియని విషయాలు ఎన్నో తెలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు గ్రంధాలయంలోని పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోకరంగా ఉంటాయన్నారు. గ్రంధాలయంలోని పుస్తకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. నేను కూడా గ్రంధాలయంలో అనేక పుస్తకాలను చదివేవాడినని అన్నారు. వీటివలన ఎంతో గొప్పతనంగా ఉన్నానని డిఎస్పీ తెలియజేశారు. దాత శివరామకృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ మెంబరు తిరుపమయ్యలను అభినందించారు. విజ్ఞానం అందించే దశలో దాతలుగా ముందుకు వచ్చి గ్రంధాలయ అభివృద్ధికి సహాకరించిన వారందరికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామియాదవ్, వైసిపి బిసి సీనియర్ నాయకులు జయకృష్ణ, గ్రంధాలయ నిర్వహాకులు రాజేష్, డాక్టర్ షేక్షావలి, శ్రీధర్‌గుప్తా, ఆవులరెడ్డి, బొల్లు ప్రసాద్, రమణయాదవ్, పువ్వాడి బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఊడిన విద్యార్థి ఆర్టీసిబస్సు చక్రాలు



**బండిఆత్మకూరు, అక్టోబరు 25, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు ఆదర్శ పాఠశాల విద్యారులను ఎక్కించుకొని వెళ్లె విద్యార్థి బస్సు రన్నింగ్‌లో ఉండగా రెండు ముందు చక్రాలు ఊడిపోవడంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. వెంగళ్‌రెడ్డిపేట, ఈర్నపాడు, కడమలకాల్వ గ్రామాల నుంచి విదా ్యర్థుల ఎక్కించుకొని ఆదర్శ పాఠశాలకు వెళ్లె క్రమంలో బండిఆత్మకూరు, శింగవరం గ్రామాల మధ్య బస్సు రన్నింగ్‌లో ఉండగా బస్సు ముందు రెండు చక్రాలు ఊడిపోవడంతో ఒక్కసారిగా నెలకొరిగ అలాగే కొంతదూరం ముందుకు వెళ్లడంతో బస్సులోని విద్యార్థులు భయంతో కేకలు వేశారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహారించి బస్సును రోడ్డుపై నిలిపివేశారు. దీంతో అందులో వున్న విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించిన విద్యార్థుల ప్రాణాలు పోయేవని అక్కడున్న స్థానికులు తెలిపారు. పలుమార్లు విద్యార్థి బస్సులు సరిగా కండిషన్ లేకపోవడంతో విద్యార్థులు అవస ్థలుపడ్డారని పాఠశాలకు వెళ్లకుండా విద్యార్థులు ఇళ్ళకు తిరిగిపోయిన సందర్భాలున్నాయని విద్యారు ్థల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఆర్టీసి అధికారులు డొక్కు బస్సులను ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారుల స్పందించి కండిషన్ ఉన్న కొత్త బస్సులు వేయాలని ఆర్టీసి అధికారులను కోరారు.

## తిక్కారెడ్డిని సన్మానించిన నాయకులు



**కౌతాళంరూరల్, అక్టోబర్25, ప్రభాతవార్త ;** మంత్రాలయం టీడీపీ పార్టీ నియోజకవర్గ ఆర్ఎంపీ డాక్టర్ల సెల్ అధ్యక్షులు డా.రాజానంద్ నూతనంగా ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్‌ను టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు యొక్క యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్న మంత్రలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి అడగి తెలుసుకున్నారు. ఈయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతిరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, దమ్ములదిన్నె, రమేష్‌గౌడ్‌లు వారికి శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## గిరిజన ప్రాంతాలను సందర్శించిన ఏపీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు-బైరి ఓంకారం



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 25,ప్రభాతవార్తః** నంద్యాల డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజన కులాలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏపీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బైరీ ఓంకారం మాట్లాడుతూ ఎక్కడైనా గిరిజనులపై దాడులు వారికి రావాల్సినటువంటి పెన్షన్లు, రేష్ కార్డులు, అధార్‌కార్డులు, ఆరోగ్యసమస్యలు, చదువు తదితర వాటిపై అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు, పోలీస్‌స్టేషన్లలో గిరిజనులపై దౌర్జాన్యాలు చేస్తే మా ఏపీటిఎఫ్ మీకు అండగా ఉంటుందని ఈసందర ్భంగా ఆయన హెచ్చరించారు. ఈయన వెంట గిరిజన నాయకులు, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లెరూరల్,అక్టోబర్25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండ లంలోని నందివర్గం సమీపంలో గల కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని వైసీ పీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరె డ్డి కుటుంబ సభ్యులతో కలిసి బు ధవారం దర్శించుకున్నారు. ముం దుగా గుండం శేషిరెడ్డి వారి కుటు ంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు నారాయణస్వామి ఆధ్వర్య ంలో వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గుండం శేషిరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వారికి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.తదనంతరం ఆలయ అర్చకులు గుండం శేషిరెడ్డి కుటుంబ సభ్యులను శాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. గుండం శ్రీకాంత్‌రెడ్డి,గిరిజ దంపతులు,పవన కుమార్‌రెడ్డి,శ్వేత దంపతులు,కరుణాకర్‌రెడ్డి,సంధ్యారాణి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలి




**పెద్దకడుబూరు రూరల్,అక్టోబరు 25, ప్రభాతవార్త :** వ్యవసాయ కూలీలకు,పేద కుటుంబాలకు నెలకు రూ.10వేలు పెన్షన్ మరియు 35కేజీల బియ్యం,నిత్యావసర వస్తువులు నెలనెలా ఉచితంగా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్,మండల కార్యదర్శి వీరేష్,బికె ఎంయు మండల కార్యదర్శి కమ్మరి చంద్రలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని స్థానిక సచివాలయం-1 నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రంగా కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు. కరువు నుండి పేదలను,వ్యవసాయ కూలీలను,రైతులను విముక్తి చేసి వలసలు ఆపడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కరువును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే పేదవిద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలన్నారు. రైతులు వేసిన పంటలకనుగుణంగా పంటనష్టం ఇవ్వాలని,అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేసి తిరిగి అప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను చేపట్టి 200రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.600లు వేతనం ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న,డోలు హనుమంతు,రెక్కల గిడ్డయ్య,గోపాల్,నరసింహులు,అంజినయ్య తదితరులున్నారు.

